

మహదేవపూర్ : సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి



పలిమెల : మొక్కలు నీళ్లు పోస్తున్న కేటీపీపీ సీఈ సిద్ధయ్య

# మొక్కలతోనే ప్రాణాలు పదిలం

**ఎస్పీ జె.సురేందర్‌రెడ్డి**

**ఘనంగా హరితోత్సవం**

**ఊరాగా మొక్కలు నాటిన అధికారులు, నాయకులు**

**మొక్కల ఆవశ్యకతపై ర్యాలీలు**

జయశంకర్ భూపాలపల్లి, జూన్ 19 (నమస్తే తెలంగాణ): పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, మొక్కలతోనే ప్రాణాలు పదిలంగా ఉంటాయని, ఇందుకోసం అందరూ మొక్కలు నాటి రక్షించాలని భూపాలపల్లి ఎస్పీ జె.సురేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా హరితోత్సవంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్‌స్టేషన్లు, సర్కిల్ ఆఫీసులు, డీఎస్పీ ఆఫీసులు, ఎస్పీ ఆఫీసుతో పాటు వివిధ విభాగాల్లో తెలంగాణ హరితోత్సవాన్ని ఎస్పీ జె.సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది మొక్కలు నాటారు. ఎస్పీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటిన అనంతరం ఎస్పీ సురేందర్‌రెడ్డి పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో ఎస్పీ (అడ్మిన్) వీ శ్రీనివాసులు, అదనపు ఎస్పీ (ఏఆర్) వి.శ్రీనివాసులు, ఇన్‌స్పెక్టర్లు పెద్దన్నకుమార్, రాజేశ్వర్‌రావు, సతీశ్, సంతోష్, శ్రీకాంత్, ఆర్ ఎస్సైలు, సీసీ ఫసియుద్దీన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి : శ్రీహర్షిణి**

మహదేవపూర్: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని భూపాలపల్లి జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అంబట్‌పల్లి గ్రామంలోని లక్ష్మీబరాజ్‌లో హరితోత్సవం, తొమ్మిదో విడుత హరితహారం ప్రారంభించారు.ఈ సందర్భంగా బరాజ్ సమీపంలో ఆరెకరాల్లో ఏర్పాటు చేసిన దశాబ్ది ఉత్సవ పార్క్‌లో మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పల్లెలు ఏపుగా పెరిగి పచ్చని చెట్లతో అహ్లాదాన్ని పంచుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బన్సోడ రాణీబాయి, ఎంపీడీవో రవీంద్రనాథ్,



భూపాలపల్లి : మొక్క నాటుతున్న ఎస్పీ సురేందర్‌రెడ్డి

ఎంపీవో ప్రసాద్, సీడీపీవో రాధిక, డీఈఈ సురేశ్, బీఆర్‌ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు జక్కు రాకేశ్, సర్పంచులు శ్రీపతిబాపు, నాగుల లక్ష్మారెడ్డి, ఎస్సై భవానీసేన్, ఉప సర్పంచులు సల్మాన్ ఖాన్, రమేశ్ రెడ్డి, శ్రీనివాస్ , బీఆర్‌ఎస్ మంథని డివిజన్ మహిళా అధ్యక్షురాలు కె.గీత, ఏఈ షేక్ వళి, ఏపీఎం రవీందర్, ఏపీవో రమేశ్, జీపీ కార్యదర్శులు సమ్మయ్య, సతీశ్, సృజన్, దామోదర్ రెడ్డి, రాజు, రమేశ్, గ్రామస్తులు, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

**పలు గ్రామాల్లో**

మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు, నాయకులు హరితోత్సవం నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీపతిబాపు, ఉప సర్పంచ్ సల్మాన్‌ఖాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేశ్, ఎఫ్‌ఏ ప్రవళిక, సిబ్బంది పాల్గొన్నారు.

**చిట్యాలలో..**

చిట్యాల : దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితోత్సవ వేడుకలు మండ ల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహించారు. మండలంలోని నైన్‌పాక, జూకల్ గ్రామాల్లో జడ్పీటీసీ గొర్రె సాగర్, ఎంపీడీవో రామయ్యతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..భవిష్యత్ తరాలకు ఆస్తులు పంచడం కంటే, స్వచ్ఛమైన గాలి, నివాస యోగ్యమైన పచ్చని ప్రకృతి అందించాలనే ఉద్ధేశంతో సీఎం కేసీఆర్ హరితహారాన్ని ప్రారంభించారన్నారు. చల్లగరిగె, నవాబుపేట, కైలాపూర్‌లో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీఎం మంజుల, ఏపీవో అలీం పాషా, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీకార్యదర్శులు పాల్గొన్నారు.

**మనుగడకు మొక్కలే జీవనాధారం**

కాటారం: సమస్త ప్రాణుల మనుగడకు మొక్కలే జీవనాధారమని, ఆయుష్షు పెరగాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎంపీడీవో శంకర్ నాయక్ పిలుపునిచ్చారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో హరితోత్సవం నిర్వహించారు. మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ పాఠశాల ఆవరణలో ఎంపీడీవో శంకర్ నాయక్ మొక్కలు నాటారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ప్రతి గ్రామంలో మొక్కలు నాటి రక్షించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో ఉపేంద్రయ్య, ఏపీవో వెంకన్న, ఉపసర్పంచ్ శ్రీనివాస్, ఎంపీటీసీ తోట జనార్దన్, కార్యదర్శి షగీర్‌ఖాన్, సిబ్బంది పాల్గొన్నారు.

**మహాముత్తారంలో..**

మహాముత్తారం: మండలంలోని పలు గ్రామాల్లో హరిత దినోత్సవాన్ని ఘనం గా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి, మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, వైద్య, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

**తాడిచర్ల ఓసీలో హరితోత్సవం**

మహదేవపూర్ (మల్హర్) : మండలంలోని తాడిచర్ల ఓసీలో హరితోత్సవం నిర్వహించారు. చెల్పూర్ కేటీపీపీ సీఈ సిద్దయ్య, అధికారులు పాల్గొని మొక్కలు నాటారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో హరితోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహ మూర్తి, ఎస్ఈ కేటీపీపీ ముత్యాల రావు, ఈఈ కేటీపీపీ తఫీల్ అహ్మద్ , సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

**టేకుమట్లలో..**

టేకుమట్ల : మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో హరిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో మొక్కలు నాటారు. మండల కేంద్రంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, ఎంపీడీవో అనిత, ఎంపీవో సురేశ్, సర్పంచ్ పోలాల సరోత్తంరెడ్డి, ఎంపీటీసీ ఆది సునీతా రఘు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కార్యదర్శులు పాల్గొన్నారు.



చిట్యాల : చల్లగరిగెలో మొక్కలు నాటుతున్న సర్పంచ్ మంజుల



టేకుమట్ల : మొక్కలు నాటుతున్న అధికారులు

## అంగన్‌వాడీల్లో బడిబాట, అక్షరాభ్యాసం

కాటారం, జూన్ 19 : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో బడిబాట, సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. మండ ల కేంద్రంలోని రైతువేదికలో అంగన్‌వాడీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అక్షరభ్యాస కార్యక్రమంలో ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ఎంపీటీసీలు తోట జనార్దన్, జాడి మహేశ్వరి, రవీందర్‌రావు పాల్గొని చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. సూపర్‌వైజర్ అరుణ, టీచర్లు అమ్మక్క, అనసూయ, విమల, అమృత రాణి, శ్యామల, కృష్ణవేణి, ప్రేమలత, శ్రీలత రెడ్డి, జ్యోతి పాల్గొన్నారు.

**మహదేవపూర్,(మల్హర్)లో..**

మహదేవపూర్,(మల్హర్) : మహదేవపూర్ మండల పరిధిలోని రాపల్లికోట,బ్రాహ్మణపల్లి , మల్హర్ మండలంలోని మల్లారం గ్రామాల్లో సీడీపీవో రాధిక ఆదేశాల మేరకు అంగన్‌వాడీ సూపర్ వైజర్లు సరస్వతి, రమాదేవి ఆధ్వర్యంలో బడిబాటలో భాగంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం ,అన్నప్రాసన చేపట్టారు. గర్భిణులకు సీమంతం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో రుచికరమైన ఆహారం, ఆట పాటలతో నాణ్యమైన విద్య అందుతుందని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు నరసింగరావు, రాజక్క, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, తల్లులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కాటారం : చిన్నారులకు అక్షరాభ్యాసం చేస్తున్న టీచర్లు

## 25న వెలిశాలలో జరిగే సభను విజయవంతం చేయాలి

ములుగురూరల్, జూన్19: ఈ నెల 25వ తేదీన భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల గ్రామ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మిట్టపల్లి సురేందర్ ఆధ్వర్యంలో చేపట్టిన సభను విజయవంతం చేయాలని సామాజిక ఉద్యమకారులు, ములుగు జిల్లా సాధన సమితి అధ్యక్షుడు ముంజాల భిక్షపతిగౌడ్, కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు గొల్కొండ బుచ్చన్న పిలుపునిచ్చారు. ఈ మేరకు కళాకారులతో కలిసి సోమవారం జిల్లా కేంద్రంలో 'తల్లి నా వెళిశాల' పేరుతో ముద్రించి గోడపత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాకారులు ఎండీ. రహీమొద్దీన్, రాగుల శంకర్, రేలా కుమార్, లక్ష్మణ్, ఈశ్వర్, ప్రసాద్, రమేశ్ పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న గీత కార్మిక సంఘం నాయకులు

## మృతుడి కుటుంబానికి చేయూత

గణపురం, జూన్ 19 : మండల కేంద్రానికి చెందిన గీతకార్మికుడు మార్క రాజు ఆదివారం వడదెబ్బతో మృతి చెందగా, సోమవారం గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు మామిండ్ల వెంకటేశ్వర్లు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. గౌడ సంఘం నుంచి రూ.10వేల ఆర్థికసాయం అందేజేశారు. కార్యక్రమంలో నారగాని దేవేందర్‌గౌడ్, ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్‌గౌడ్, బత్తిని శంకర్, మార్క కుమార్, మొగిలి, కొమురయ్య, గుర్రం సురేశ్,ఆరెల్లి శంకర్, శంకర్, మొగిలి, మాదాసు రవిగౌడ్ పాల్గొన్నారు.

## అర్హులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న రజనీకాంత్

చిట్యాల, జూన్ 19 : అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించి, నిర్మాణాలకు ఒక్కొక్కరి రూ.5లక్షలు మంజూరు చేయాలని రైతు సంఘం మండలాధ్యకుడు చింతల రజినీకాంత్ కోరారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ సుమన్‌కు అందజేశారు. గతంలో పట్టాలు పొందిన నిరుపేదలకు సరిహద్దులను నిర్ణయించి భూమిని అప్పగించాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండలాధ్యకుడు రాజు, డీవైఎఫ్ఐ నవీన్, సీఐటీయూ నాయకుడు రాజు, మహిళా సంఘం నాయకురాలు వనిత, కేవీపీఎస్ వీరయ్య పాల్గొన్నారు.

## తహసీల్దార్ పై దాడి చేసి వారిని శిక్షించాలి



నిరసన చేపట్టిన రెవెన్యూ ఉద్యోగులు

భూపాలపల్లి రూరల్, జూన్ 19: తహసీల్దార్‌పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసి యేషన్, తెలంగాణ గెజిటెడ్ అసోసియేషన్, భూపాలపల్లి సంఘాల సభ్యులు, కలెక్టరేట్ సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి కేటాయించిన స్థల పరిశీలనకు వెళ్లిన తహసీల్దార్ ఇమ్మానియల్‌పై దాడికి పాల్పడిన నవీన్, ప్రవీణ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షుడు టి.శ్రీనివాసరావు, కార్యదర్శి ఎండి ఇక్బాల్, కలెక్టరేట్ ఏవో మహేశ్ బాబు, కోశాధికారి రజాక్, డీసీఎస్‌వో వాజిద్‌అలీ పాల్గొన్నారు.

## విద్యాదినోత్సవ ఆహ్వాన పత్రికల పంపిణీ

మహదేవపూర్, జూన్ 19 : తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించనున్న విద్యాదినోత్సవ వేడుకల నేపథ్యంలో విద్యార్థుల తల్లిదండ్రులకు ఆహ్వాన పత్రికలను హెచ్‌ఎంలు సోమవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యాదినోత్సవం సందర్భంగా ర్యాలీ, జాతీయ జెండా ఆవిష్కరణ, ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు హెచ్‌ఎంలు శంకరయ్య, మహేందర్ రెడ్డి, అశోక్, సతీశ్, తిరుపతి రెడ్డి తెలిపారు.



విద్యాదినోత్సవ ఆహ్వాన పత్రికను చూపుతున్న విద్యార్థులు